సాహితీస్రవంతి

కథానిక:

భక్తి - భుక్తి

శ్రీ కనమతరెడ్డి నారాయణరెడ్డి

"అమ్మా. అనుమంతునిపాటిమీద అంటుమామిడితోట యేసి-దెవరే?"

"సూరయ్యగారి రామకోటయ్యగారు"

"పూర్వం యిది గవుమెంటు భూమి; దీంట్లో బూరోళ్ళు గొర్లు మేపుకోవచ్చునని చెప్పినగాదే?"

"అవును. కానీళ్ళమంచి జంగిలి గొర్లు అవీ మేస్తు దేయి."

"నా నిన్నట్రుపు ఒకసారి దాంట్లో దాని కాడి అప్పయ్య తొన్నచేసు యిస్తే పట్వారి జప్తుచేసి యేలం పాడిస్తినగాదే?"

"కావచ్చు. నీకు బాగానే గ్యాపకముందేమే" వంటిట్లో కూర్చుని చేటలోని తొన్నల్లోవున్న పెద్దలు, పుల్లలు ఏరిపారేస్తున్న రామలచ్చమ్మ బిడ్డతో అన్నది.

కళ్ళాపిచల్లి నీళ్ళతొట్టి దగ్గర కాళ్ళుచేతులు కడుక్కుంటున్న తిరుపతమ్మ పై ప్రశ్నలు అడిగి సమాధానాలు వినుటానే గూట్లో వున్న ముగ్గు బుట్ట తీసుకెళ్ళి వాకిట్లో విలువా అడ్డం నాలుగు జంట గీతలు వేసింది.

రామలచ్చమ్మ తొన్నల్లో పెద్దలు ఏరి పారేసి, చేట చంకపెట్టుకొని లోట దగ్గరకెళ్ళి లోటు తుడిచి దానిలో పోసింది. తిరుపతమ్మ నీళ్ళ చెంబూ లోకలి తెచ్చి తొన్నల్లో కొంచెం నీళ్ళు పోసి బుడిచేత లోకలి తీసుకుని పోట చేస్తూంది. రామలచ్చమ్మ లోటి దగ్గరేకూర్చుని చెదరిపోయిన తొన్నల్ని అప్పుడప్పుడూ దగ్గరకు నెట్టుతూంది. కట్టుకొయ్యనున్న ఇరిగిపోయిన తొన్నలు తొక్కి కొండరగా కుదిరి పోస్తావా అన్నట్లు విక్కి లోటి తీసేసిచూస్తూంది.

"మరి ఇన్నాళ్ళ నుంచి గొర్లు మేసే గవుమెంటు భూమిలో మామిడిచెట్లు యేస్తే పట్వారీ పూరుకున్నారే?"

"అరేందో రాజకీయ పోళ్లంట. గవుమెంటు వారే రామకోటయ్యగారికి అనుమంతుని పాటిమీద బూమి యిచ్చినని ఊళ్లో దస్కంకొట్టి చెప్పినను. అప్పటి నుంచి రామకోటయ్యగారు దానిచుట్టూ కందకం తవ్వించి మామిడిచెట్లు యేసినమ. ఇప్పుడు గొర్లున్నగాను; యీగను బాలిస్తున్నారే దాన్లో" తొన్నలు యెగదోస్తూ రామలచ్చమ్మ వివరించింది.

ఇలా మాట్లాడుతూ తొన్నలు తొక్కుతున్నారు. రామలచ్చమ్మ యింట్లో పిల్లలు-దారి చుట్ట కాల్చుకుందామని యెదురింటి శేషయ్య వచ్చి:

"లచ్చమ్మత్తా నిప్పేసైన రాజబెట్టినావే" అన్నాడు.

"ఆ యిప్పుడే పిడుకకు న్ని కొట్టి యేసిన. ఆ పొయిలో వుందది మాచయ్యా" రామలచ్చమ్మ జవాబు చెప్పింది.

ఆ మాటవిటూనే రోటిపైపు దృష్టి మరల్చిన శేషయ్య "యేసేవ్ మరదలా? యెప్పు దొచ్చినవోప" అన్నాడు. "నిన్న ప్రొద్దుకర్చిన దావా, అంతా బాగుందానే పిల్లలుగట్లా"

"మేమంత బాగనే వుందమ్మ. నువ్వు నీ పిల్లగాడు గట్ల బాగేనా? నీకు పక్క పిల్లగాడే గావాల్నగదే." శేషయ్య ప్రశ్నించాడు.

"అవుమ బావా. ఏదో మీ అంటోళ్ళ దయ కోటి అట్టట్లా బ్రతుకుతున్నారు అ నలును." తిరుపతమ్మ జవాబుచెప్పి చేతిలోని రోకలిని గోడకు నిలేసి "బావా. నేను తెచ్చిన్న వుందు ని వ్వు." అంటూలోపలికెళ్ళి అంటుకున్న పిడుకకు న్ని తెచ్చి శేషయ్య కందించింది. దాన్నందుకొని చుట్టకంటించుకొని పీలుస్తున్నాడు శేషయ్య. "బావా, రాజకీయ పోళ్ళంటే యెవరు బావా." తిరుపతమ్మ అడిగింది.

"అంటే" ప్రశ్నసరిగా అర్థంగాని శేషయ్య నివరింద పన్నట్లు యెదురు ప్రశ్నించాడు.

"అరిగాదే! అనుమంతుని పాటి మీద బూమిదీంటయేసినోళ్ళనుగదా."

"హోరి నీ యిల్లు బంగారంగానుః అవా సంగతి."

"అదేనే. గవుమెంటుభూమి అయిన కాందుకిచ్చినను. అయన దాంట్లో తోట యెట్ల యేసిండు అని అడుగుతున్నా." తిరుపతమ్మ చెప్పింది.

"పుర్తబూమే యిచ్చినను కున్నానే పిచ్చి మొగమా, కోట యేసుకొమ్మని యకరాలకి సూటాయాలై రూపాయలు అప్పుకూడా ఇస్తేను. అయనొక్కడికేనా; ఏన్నోరి లచ్చుమయగారి కేమో యే పెలగండి కాడ అణుదెకరాలు యిచ్చినను. ఏరాల్ల సూరయ్యగారికి అవేనే పాలెంలో అణుదెకరాలు యిస్తే పొడుగూరి భూమి నేను దున్నుకు నే దెట్లా అని నాలుగెయిల రూపాయలకు అమ్ముకున్నరంట. వీరికే ననుకున్నావా ఆ రోజుల్లో కేలు కెళ్ళినోళికి యెంతో మందికి యిచ్చినట. వాకికి బూములే కాదు; వదుపుకనే పిల్లవాళ్ళంటే వాళ్ళు పొస్తకాలు కొనుక్కుంటాలనికి యేటాయాలయి, కండా డబ్బుకూడా యిస్తున్నారంట."

"అదేంది నేనయా, రామకోటయగారికి డబ్బులేదని అప్పు తీసుకుంటాడా?" రామలచ్చమ్మ ఐంతకుండ్లు చేసుకొని ఆశ్చర్యంగా అడిగింది.

"మనేందనుకున్నవు. తక్కువ వడ్డీకి అప్పరిస్తే డబ్బులొచ్చంటాడా. మామిడితోపేసి పెంచుతామంటే యెవరికైనా గవుమెంటు అప్పులిస్తదట." చుట్ట బాగా పీల్చి ఊదుతూ యింటిబారసున్న పీట వాల్చుకొని గోడ కానుకొని కూర్చున్నాడు శేషయ్య.

"నరేగాని బావా, ఆబూమి రామకోటయ్యగారికి యెందుకు యిచ్చినట్లు?"

"రాజకీయ దాదికులని యిచ్చిండి. ఆ నాడు కొందరు జేలుకెళ్ళిన్రు నీకు తెల్సునా?" శేషయ్య అన్నాడు.

"అవును. రామకోటయగాడు, వీన్నోరిలచ్చుమయ, సిరాల్ల సూరయ్య కడ్డకు బట్టలు పూరందంచేసుకొని జే అంటే జే అని పూరేగింపు తిన్రు. మర్నాడుపోలీసులొచ్చి అందరినీ లారీ యెక్కించుకొని తీసుకుపోయిన్రా? అక్కడ రెండుమూడు దినాలుంచి అణ్ణుంచి మనిషి నొకపూటికి వంపిన్రట. పుల్లయ్యను గుంటూర్ జేలుకు వంపిన్రట. కొన్నాళ్ళకు అడ లాటీ చార్జి చేస్తే ఆ దెబ్బలకు పుల్లయ్య వచ్చిపోతే జేలంత కూడుడికినట్లు చేసి గోంపెట్టిన్రట. దాన్ని మనిషూని హారేడుకాయచేసి యేడేడో చెప్పిన్రు జేలువాళ్లు. పుల్లయ్య పెండ్లాం తిండికి లేక యెన్నో బాధలు పడుతుంది. కూలి నాలి దొరికిన నాడు బుత్కెడు బువ్వతిన్నా పనిలేని నాడు పూపసమేననుకో ఆ పోరాటంలో వచ్చి నోళ్ళు పెండ్లాలు పిలలు యెన్ని బాధలు పడుతున్నరని," అంటూ శేషయ్య చుట్టనలిపి పారేశాడు.

"అవును బావా, నరేశావి మనట్టాబోల్లు దున్నుకునే బన్‌దరాయి బూములు పట్టాలయిన వంటవా?" తిరుపతమ్మ అడిగింది.

"అదో రావనానురిది కాద్దం; యే తకీ కాందు, యేపేటా తావన్లని పపేలు పట్వారీల అప్పులని బోలెడు డబ్బులు తగలేస్తున్నాం. అతీగతీలేదు. యీ భూములు ఆ యెవరెవరు దున్నుతున్నారో వాళ్ళలెక్కలు రాసుకొని, ఏస్తు కట్టిన రసీదులు నూసి వచ్చే జమాబందిలో పట్టాలయితై యని చెప్పి అయినా బాగనే సంపాయించుక పోయిండు. ఇప్పటికీ అయిపులేదు."

"మావూళ్ళో కూడా బన్‌దరాయిబూమి కానావుంది. దళాలు తిరిగేటప్పుడు కొందరు దున్నుతున్నారు. యూస్సను అయినంకకూడా కొందరు దున్నిన్రు, మా అయన పిన్నప్పటినుంచి ఓ గొల్లాయన కాడ జీతం పుండె నమ్మకంగా పని చేసేవాడు.

ఆ యిప్పాపాన గొల్లాయన "తిరపతమ్మా, బోళ్ళగడ్డ బన్‌దరాయి నువ్వింత దున్నిచుకోరాదూ." అన్నాడు. అదేంది మల్లయ్య. నాకేమన్న గొడ్డాగోదా? యేంబెట్టి దున్నించుకోను. వుండొక్కపిల్లగాడు కూడా పిరానే జీరముడె" నని అన్న. "ఏని దానికేం బంగారమే, మాచేసు వక్కనేగద. మా అరకలు తోలుక దున్నించుకో. బన్‌దరాయి బూములు పట్టాలయితయని చెపుతున్నారుగా" అన్నాడు. అప్పటినుంచి మధ్యంతర ఎన్నికలదాకా నేనూ, 1957 సాధారణ ఎన్నికలలోనూ అదే వినాడు యిచ్చాము.

విజయవాడ మహాసభ నాటికి పార్టీ కార్యక్రమ ముసాయిదాలు తయారైనా వాటిపై చర్చలు మాత్రం జరగలేదు.

కాని విజయవాడ పార్టీ మహాసభ తీర్మానంలో జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వస్థాపన మన లక్ష్యమని పేర్కొన్నాము.

ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉన్న ముసాయిదాకార్యక్రమంలో జాతీయ ప్రజాస్వామ్య ప్రభుత్వస్థాపన మనలక్ష్యంగాపార్టీపేర్కొన్నది.

జాతీయ ప్రజాస్వామ్యానికి ప్రజాతంత్ర ప్రజాస్వామ్యానికి తేడా ఏమిటి?

రెంటిలోనూవర్గకలయిక ఒకటే. అని నిర్వర్తించేకార్యక్రమమూఒకటే. ప్రజాతంత్రప్రజాస్వామ్యంలో దేశశక్తియుత శక్తులన్నీ కార్మిక వర్గ నాయకత్వంకింద ఉంటాయి. కాగా జాతీయ ప్రజాస్వామ్యంలో మాత్రం జాతీయ బూర్జువావర్గం, కార్మిక వర్గమూ, రాయకత్వ లో పాలుపంచుకుంటాయి.

ఇదీ మన కార్యక్రమంలోని అవగాహన.

ఈ పరిణామం సాధ్యమా సాధ్యమే అంటే ఈ పరిణామం లేదికా జరగనిమాట నిజం.

పెట్టుబడిదారీ, వ్యవస్థ గుత్తపెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అవుతున్నకొద్దీ బూర్జువా వర్గంలో విభజన వస్తున్నది. ప్రభుత్వ విధానాలను పూర్తిగా మార్చివేయాలని స్వతంత్ర పార్టీ కోరుతున్నది. కాంగ్రెసుపార్టీలో నైతం విభజన ఏర్పడుతున్నది. ఇది చాలా నెమ్మదిగా జరుగుతున్న మాటనిజం. కాంగ్రెసులోని అతివాదులు తగినంత బలంగాలేని మాట కూడా వాస్తవం.

మరొకవైపు భారత ఆర్థిక వ్యవస్థపై సామ్రాజ్యవాదుల పట్టిది ఎక్కువౌతున్నది.

ఈ పరిస్థితులలో శక్తివంతమైన జాతీయ ప్రజాతంత్ర ఉద్యమాన్ని నిర్మించి గలిగితే, వర్గ సంబంధాలలో మార్పు రాగలదు. పోరాటాల్లో ఈ ఐక్య సంపుటన ఏర్పడుతుంది. జాతీయ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని గురించిన విప్లవ అవగాహన ఇది.

ఆ ఎదంగా ఏర్పడే ప్రభుత్వంలో అంతర్గత వైరుధ్యాలుంటాయి కాని ప్రజాతంత్రం పట్టిది పరిణామంగా. పెట్టుబడిదారీమేతర పథాలో జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వం పడుతుంది. ఈ పరిణామాలలో వర్గ సంబంధాల కలయిక నిరంతరమూ మారుతూఉంటుంది. ఈ క్రమంలో నెమ్మదిగా కార్మిక వర్గ నాయకత్వం బలమవుతూ ఉంటుంది. ఆ విధంగా సోషలిజానికి పరివర్తన పద్ధతి లేర్పడతాయి.

ఇదీ మన దృక్పథం. నేటి ప్రపంచ పరిస్థితుల్ద్యాన్నా, భారత రాజకీయాలలో వస్తున్న మార్పుల దృష్ట్యా ఈ పరిణామం సాధ్యం. ఈ పరిణామాలు ఏ రోజున ఏ రూపంలో జరుగుతాయనే అంశం ముందుగా చెప్పలేము. ప్రజాతంత్ర శక్తుల అనుభవం ద్వారా ఆ సమస్యలను పరిష్కరించుకోవాలి.

జాతీయ బూర్జువా వర్గంలో ఒక భాగం, కార్మిక వర్గంతో కలిసి జాతీయ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో పాలుపంచుకుంటుందా?

గత సంవత్సరాలు ఏండ్లుగా వేర్వేరు దళాల జాతీయ బూర్జువా నాయకత్వంపట్ల అవలంబిస్తూ వచ్చిన పెర్స్పెక్టివ్ పై జరిపి కమ్యూనిస్టుపార్టీ విడనాడలంపై ప్రధానంగా పై పరిణామం ఆధారపడి ఉందని చెప్పవచ్చు.

సభలు - సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ అక్టోబరు 23, 29, 30 వ తేదీలలో ఆదంబరలో జరుగుతుంది. ఈ మహాసభలో పశ్చిమ గోదావరిజిల్లా సమితి కార్యదర్శి శ్రీ ఎమ్. వి. యస్. కవర్డీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వీరమాచినేని విమలాదేవి. జిలా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వంకా సత్యనారాయణ ఎం. ఎల్. ఏ. గార్లు, పాల్గొనెదరు.

• • •

దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం 19-10-64 వ తేదీ ఉదయం 9 గంటలనుండి పార్టీ కార్యాలయం (నెల్లూరు)లో జరుగుతుంది.

'పల్నాడు వరద బాధితులకు సహాయ పడండి'

ఆంధ్ర ప్రజలకు సహాయ కమిటీ విజ్ఞప్తి

పల్నాడు, అక్టోబరు 18

గుంటూరు జిల్లా మాచర్లలో ఇటీవల జరిగిన ఘోరమైన వరద ప్రమాదాలవల్ల నష్టపడిన వారికి సహాయ పడండని వరద బాధితుల సహాయ కమిటీ ప్రజలకు ఈ క్రింది విజ్ఞప్తి చేసింది.

'పల్నాడుతాలూకా వరదబాధితుల సహాయ కమిటీ దిగువ అనధికార, అధికార పక్షాలతో ఏర్పాటు చేయబడింది.

శ్రీయుతులు బొజ్జా అదినారాయణ, ఎం. ఎల్. సి., కొత్త వెంకటేశ్వర్లు, ఎం. ఎల్. ఏ యస్. ఆంజనేయులురెడ్డి (పిడుగురాళ్ళ సమితి అధ్యక్షుడు) కంభాల రామదాసు (గురజాల సమితి అధ్యక్షుడు) మందపాటి నాగిరెడ్డి (సర్పంచ్, నడికుడి పంచాయతీ, పల్నాడుతాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి) కనమర్లపూడి వెంకటేశ్వర్లు (సర్పంచ్, దాచేపల్లి పంచాయతీ), గూడూరు అదినారాయణ (సర్పంచ్, గురజాల) పల్నాడు తాలూకా తహశీల్దారు, పిడుగురాళ్ళ పంచాయతీ సమితి బ్లాక్ డవలప్‌మెంటు ఆఫీసరు, గురజాల పంచాయతీసమితి బ్లాక్‌డవలప్‌మెంటు ఆఫీసరు.

పై కమిటీ ఇటీవల సంభవించిన వరద బాధితుల సహాయ కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకొన్నది.

ఇప్పటి వరకు దాచేపల్లిలో జరిగిన సహాయ కార్యక్రమ మిది:

1. రూ 20/ల లోపు కిస్తు చెల్లించువారికి, ఇండ్లు పూర్తిగాకూలిపోయినవారికి తాత్కాలికంగా ఒక్కొక్క కుటుంబానికి రూ. 30 ల చొప్పున ఆర్థిక సహాయం 323 కుటుంబాలకు అందజేయబడింది.

2. చిలకలూరిపేట గ్రామమునకలుగాలైన శ్రీ భరతుడుగారు పంపిన 60 బస్తాలియ్యంలో 56 బస్తాలు మాచర్లకు, 4 బస్తాలు దాచేపల్లి లోను వరదబాధితులకు ఉచితంగా పంచిపెట్టబడ్డాయి. వారే పంపిన సుమారు వెయ్యి కాపీల పాతబట్టలుకూడా దాచేపల్లిలో పంచబడ్డాయి.

3. హైద్రాబాదు, సికింద్రాబాదు పట్టణాలకు చెందిన బియ్యం బోకు వ్యాపారస్తుల సంఘం, పండదారబోకు వ్యాపారస్తులసంఘం, పిండిమరల సంఘం, రోటరీక్లబ్, పరిశ్రమల చేంబరు ఆఫ్ కామర్సు ఫెడరేషన్‌వారుపనూలు చేసి శ్రీ కె. సీతయ్యగుప్త ఎం. ఎల్. ఏ.గారి ద్వారా దాచేపల్లికి పంపిన దిగువ క్రొత్త బట్టలు కూడా పంపిణీ చేయబడుతున్నాయి.

100 చీరెలు, 101 రోవకుడు, 103 జాన్పాలు, 100 ప్రాతలు, 250 మగ, ఆడ పిల్లల నిక్కర్లు, 100 బుష్ షర్టులు, ఒక మందుల పెట్టె.

4. విశాఖపట్టణం ఇండియన్ టుబాకో కంపెనీవారు పంపిన 50 ప్యాసింగుషో సిగరెట్ పెట్టెలు కూడా పంపిణీ చేయబడుతున్నాయి.

ఇప్పటివరకు దాచేపల్లి కి 300 బస్తాల బియ్యం, తొన్నలు కంబోలు రేలుకు అమ్మబడినవి. 40 బస్తాల బియ్యం ఉచితంగా సప్లయి చేయబడినవి. ఇంకా ఒకటి రెండు రోజులకు మాత్రం స్టాకు ఉన్నది. కొరతలేకుండా ప్రతిదినము దాన్యం సప్లయి చేస్తామని శ్రీ తహసీల్దారుగారు హామీయిచ్చారు. అమెరికన్ సహాయకసంస్థవారు పల్నాడు వరదబాధితులకు నాల్గు వందల లాటీల గోధుమలు పంపగున్నట్లు గుంటూరు నుండి వార్తలు అందాయి. ఇంత వరకు మాచర్ల, దాచేపల్లికి తప్ప ఇతరగ్రామాలకు దాన్యం సప్లయిలేదు. ఆ గ్రామాల పరిస్థితి కూడా అన్నంనుంగానే ఉన్నాయి. త్వరలో గ్రామాలకు కూడా సంపుటకు ఏర్పాట్లు చేస్తామంటున్నారు.

దాచేపల్లిలో మురికి వ్రదేశంగా ఉన్న మెయిన్‌బజారు కుళ్ళవరకడం జరిగింది. దాచేపల్లిలో కలరావ్యాధి సోకిన వారికోరకు ఐసోలేషన్ షెడ్డు నిర్మింపబడినది. దాచేపల్లి పరిసర గ్రామాల్లో వ్యాధిసోకిన వారిని కూడా యీఐసోలేషన్ షెడ్డుకే చేర్చి చికిత్సకు ఆరోగ్యశాఖవారు ఏర్పాట్లు చేశారు. ఒక్కసారి పురి హెల్త్రెసెంటరు డాక్టరు, దాచేపల్లి ఆసుపత్రి డాక్టరు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆరుగురు హెల్త్ యస్ పెక్టర్లు, దాచేపల్లి నడికుడి పంచాయితీ సిబ్బంది పరిశుభ్రత చేపే కార్యక్రమాల్లో రేయింబవళ్ళు చేసిన కృషివల్ల కలరా అదుపులోకి వచ్చింది. నిన్నటి రోజున జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ ఆర్. ఆర్. రెడ్డిగారు దాచేపల్లికి వచ్చి తమ సిబ్బందికి తగు సూచనలు యిచ్చివెళ్లారు. ఎపిడెమిక్ వ్యాధి నొకదానినికూడ నప్పలేయ చేశారు. దాచేపల్లిలో క్రొత్తగా తగిలిన కేసులు 4 మాత్రమే. మృతులులేరు. ఈ సందర్భంలో ఆరోగ్య సిబ్బంది వారి కృషిని, రిసిన్యూడి పార్టు మెంటువారి కృషిని అభినందిస్తున్నాం.

వరదబాధితుల సహాయార్థం పెద్ద ఎత్తున క్రొత్తబట్టలు పంపిన హైద్రాబాదు, సికింద్రాబాదు వ్యాపారస్థుల సంఘాలవారిని, అందుకు దోహదపడికొని కృషిచేసిన శ్రీ సీతయ్యగుప్తగారికి, చిలకలూరిపేట గ్రామ మునసబ్‌గారికి మా కమిటీ తరపున కృతజ్ఞతాభివందనలు తెలియచేస్తున్నాం. మిగతా ప్రాంతాలనుండి కూడా వెంటనే వరదబాధితుల సహాయార్థం ధన, ధాన్యరూపములోను, పాతబట్టలతో సహా శ్రీ మందపాటి నాగిరెడ్డి, వరదబాధితుల సహాయార్థకమిటీ మెంబరు, దాచేపల్లి అడ్రస్సుకు పంపవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాం.

శ్రీ నాగేశ్వర రావుకు బెంగుళూరులో సన్మానం

బెంగుళూరులోని 'విశ్వరంజనీ కళాపీఠ్' అనే కళాసంస్థ తెలుగు పద్యకవి శ్రీ నాగేశ్వర రావును సన్మానించి, 'సదపార్వతాలమ' బిరుదు నిచ్చింది. ప్రముఖ కన్నడ కవి శ్రీ ఎ. ఎస్. కృష్ణారావుకు 'కర్ణాటక సాహిత్య శిల్ప' బిరుదు నిచ్చి సన్మానించింది.

ఈ సంస్థ దయార్ద్ర వారికోర్కెల మేరకు ఈ కళాకారులను సన్మానించింది.

అదే సందర్భంలో మైసూరు గవర్నర్ శ్రీ నాగేశ్వరరావుకు శేనేటి విందు చేశాడు.

ఇదేమి కాలం?

ఇదేమి కాలం బాబూ!
ఇదేమి ధర్మం తండ్రీ!
ఆకలితో ఉన్నవాడు
అన్నమడిగితే నేరం!
అధికారం వున్నవాడు
కాల్చేస్తాడు పోరం! ఇదేమి॥
ఉద్యోగం లేనివాడు
అది కావాలంటే దోషం!
ఉద్యోగం వున్నవాడు
గెంటిస్తాడు ఉక్రోషం! ఇదేమి॥
కష్టించే కూలివాడు
ఎక్కువడిగితే అపరాధం!
యజమాని అయినవాడు
చూపిస్తాడు తన ప్రతాపం ఇదేమి॥
పంటలు పోయిన రైతులు
పన్ను కట్టకపోతే అపచారం!
పరిపాలించే ప్రభువులు
సహించలేరది గ్రహచారం! ఇదేమి॥
ధరలు పెరిగినవంటే కోపం!
సరకులు దాచారంటే తాపం!
ఇదంతా లేనివాడు చేసిన పాపం!
వారిని బలపరిస్తే మహాపరాధం!! ఇదేమి॥

"ఆ గొడవలు నీకెందుకు?
నీకున్నది తిని సుఖించు
ఏదో ఉన్నందుకు సంతసించు
అంటుందిలోకం ఏం చెప్పను? ఇదేమి॥

నా చుటూ వున్నవారు
ఆకలితో మాడుతూవుంటే
నన్నెలా తినమంటారు
చెప్పేవారికిహృదయంవుంటే ఇదేమి"
నేను తినే ప్రతి ముద్దా
వుండేదే కడ లేనివాడి నోటివద్ద?
నేను త్రాగే ప్రతి చుక్కా
పేదవాడి దాహంతీర్చేదేకదా? ఇదేమి॥
"అదే శుద్ధఅవివేకం"అంటారు పెద్దలు
నాకూ వుంది వివేకం పొందాలని
నేనూ తిరగవేశాను పాత గ్రంథాలు
చూశాను వివేకానికి నిర్వచనాలని
"పాపంచి కాలకు దూరంగా వుండు"
"హింసను అవలంబించకు"
"ఈ చెంపను కొడితే ఆ చెంప చూపు"
"అపకారికి ఉపకారం చెయ్యి"
"కోరికలను చంపుకో" ఇదీ
ఆ గ్రంథాలు బోధించే వివేకం!
నిజం చెబుతున్నాను
నేను అవేమీ చేయలేను.
నిజం తెల్పుకున్నాను
నేనొకఅంధకారయుగంలోవున్నాను.

— "సారథి"

భారతకమ్యూనిస్టుపార్టీ వైఖరి

[3 వ పేజీ తరువాయి]

మాట్లాడుతూ, ఎ. కే. అజయఘోష్ ఇలా అన్నారు:

"బూర్జువావర్గ ద్వంద్వ స్వభావాన్ని పార్టీ స్పష్టంగా నిర్వచించింది. బూర్జువా వర్గం యొక్క రాజీపడే స్వభావాన్ని తక్కువ అంచనా వేయకుండానే సామ్రాజ్యవాదానికి, భూస్వామ్యానికి భారత ప్రజల ఆర్థికాభివృద్ధి ప్రయోజనాలకు - రెంటికీ మధ్య వైరుధ్యాలు పెరుగుతాయి. సామ్రాజ్యవాదానికి, భారత ప్రభుత్వానికి మధ్య వైరుధ్యాలు పెరుగుతాయని పార్టీలు కాంగ్రెసులో చెప్పాము. ఈ వైరుధ్యాలు అంతమైనవా? లేదు. అవి మరింత తీవ్రమైనాయి, అని తెలియజేశారు.

అజయఘోష్ పై ప్రసంగాన్ని విజయవాడ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

బూర్జువా వర్గం నాయకత్వం పట్ల పార్టీ అవగాహన కనుగుణంగానే దేశంలో జరుగుతున్న ప్రణాళికలు, మితవాద, మతవాద, శక్తులఆధిపత్యము మొదలైన అనేక సమస్యలపై పార్టాటనుండి నేటి వరకు పార్టీ వైఖరిలో క్రమాను గతమైన మార్పులు వచ్చాయి.

"తీవ్ర మౌతున్న ఆర్థిక సంక్షోభమూ, ప్రాథమిక దశలో ఉన్నరాజకీయ సంక్షోభమూ దేశంలో ఏర్పడుతున్నాయని మదురైలో చెప్పాము. (1953)

జాతీయ ఆర్థిక వ్యవస్థ దుర్భరస్థితి మౌతున్నదని అయితే అసంతృప్తిపైన ప్రజల పరిస్థితిలో మార్పేమీలేదని పార్టాట్ తీర్మానంలో వివరించాము (1956) విజయవాడ మహాసభలో అజయఘోష్ తన ప్రసంగంలో జాతీయ ఆర్థిక విధానంలో ప్రభుత్వరంగం నిర్వహిస్తున్న పాత్రను గురించి నొక్కి చెప్పారు.

మాస్కో ప్రకటనలు జాతీయ ప్రజాస్వామ్యం

1957-1960 మాస్కో ప్రకటనలు నూతన అవగాహనను ఇచ్చాయి. ముఖ్యంగా 1960 ప్రకటన, జాతీయ ప్రజాస్వామ్యాన్ని గురించి, పెట్టుబడిదారీయేతర పంథాను గురించి తెలియజేసింది.

1951 కార్యక్రమంలో ప్రజా స్వామ్య ప్రభుత్వ స్థాపనే మన లక్ష్యమని చెప్పాం. కాని ఆచరణలో పరివర్తనా దశకు చెందిన ఒక నినాదం అవసరమైంది. 1955 లో ఐక్య ప్రజాతంత్ర ప్రభుత్వం అనే నినాదం ఐయ్యాం. అంధ్రలోని మధ్యంతర ఎన్నికలలోనూ, 1957 సాధారణ ఎన్నికలలోనూ అదే వినాదు యిచ్చాము.

విజయవాడ మహాసభ నాటికి పార్టీ కార్యక్రమ ముసాయిదాలు తయారైనా వాటిపై చర్చలు మాత్రం జరగలేదు.

కాని విజయవాడ పార్టీ మహాసభ తీర్మానంలో జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వస్థాపన మన లక్ష్యమని పేర్కొన్నాము.

ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉన్న ముసాయిదాకార్యక్రమంలో జాతీయ ప్రజాస్వామ్య

బల్గేరియన్ కథానిక:

తలగడ బొంగ

యోర్దాన్ రదిచకోవ్

రేపు మా అవిడకు తప్పకుండా టెలిగ్రాము యిస్తాను. వెంటనే వచ్చెయ్యమని. ఈ కుర్రవాడ్ని నంబాలించటం నా తరం కావటంలేదు. తల్రప్రాణం తోకకొస్తున్నది. ఇట్లా అనుకుపట్టింపోలేదో వాడు తన పందం మీదినుండి పిలుస్తున్నారు. "నాన్నా, నాన్నా దాహమేస్తుంది మంచినీళ్ళివ్వవూ" అని. పెదకి ఇంత రాత్రివుడు దాహమెందుకు కావాలి. ఈ చలిలో చల్లనీళ్లుఇస్తే మంచికాదని, ఇన్ని నీళ్ళు వెళ్ళచేసి యిచ్చాను. మళ్ళీ నన్ను నిద్రనుంచి లేపితే చెవులు మెలేస్తానని చెప్పాను. "పరే నాన్న లేవనులే" అన్నాడు. కాని నేనువచ్చి ఇంకా పక్కమీద వారిగానే లేదో "దొప్ప చెవుల ఇత్తో అని యెదురుకంటారు నా నాన్న."

"ఎందుకా? మీ పిల్లలకు బుద్ధిలేదు కాబట్టి గప్‌చుప్‌న పడుకో, లేకపోతే నీకుకూడా దొప్పచెవులు వచ్చేస్తాయి" అన్నాను.

వాడు ఊరుకొన్నాడు. ఇక నిద్రపోతాడను కొన్నాను. ఏదిలో పోతున్న కార్లలైట్లు అప్పుడప్పుడూ గదికప్పుమీద పడుతున్నాయి. కొద్దిగా నిద్ర పట్టబోతున్నది. "నాన్నా. నాన్నా నాకు ఒకటికొస్తున్నది" అన్నాడు. లేచి వాడిని ఒకటికి పోయించి తీసుకొచ్చాను.

"నాన్నా ఒక కథ చెప్పవూ?" అన్నాడు.

"అనగా, అనగా ఒకరాజు..." అంటూ కథ మొదలు పెట్టాను. కథ వింటూ నిద్రపోయాడు.

నేనూ నావక్క మీదికి వెళ్ళిపోయాను.

బాగా నిద్రపట్టిందేమో వాడు మూడోతడవ పిలిచేదాకా నాకు మెలుకువ రాలేదు. వాడి కేకలువిని హడావుడిగా వాడున్నచోటికి పరిగెడుతున్నాను. చీకటో యేదోశంగున తలకు తగిలింది. కళ్ళు జిగేలుమని పోయాయి. "నాన్నా,నాన్నా!" అని వాడు యేడుస్తున్నాడు.

"ఎందుకురా అలా గొంతు చించుకు యేడుస్తున్నావు? అసలు వాడికంటే గట్టిగా అరిచాను.

వాడు వక్కమీద కూర్చొని బిక్కచూపులు నావైపు చూడసాగాడు.

"ఎందుకల్లా యేడుస్తున్నావు? పడుకొమ్మని చెప్పలేదూ? పీపు పెట్టుగొట్ట మంటావా?"

"నా తలగడ పోయింది నాన్నా" అన్నాడు నా చేతుడు రెండూ పట్టుకొంటూ.

"తలగడ పోయిందీ! ఎక్కడికి పోతుందీ"

"మరగుజ్జు కాతవచ్చి యెత్తుకు పోయాడు. ఎన్నోసార్లు నిన్ను పిలిచాను; నువ్వు కనబడ లేదు."

"ఎక్కడికి పోయిందిరా, ఇక్కడే వుంటేను అని వాడి చెవిపట్టుకు గట్టిగా మెలిపేశాను.

తలగడకీపి వాడిచేట్లో కుక్కాను. వాడు వెక్కి వెక్కి యేడుస్తున్నాడు. నా కన్నుడు విజంగానే జాలిపేసింది.

"సరే నా దగ్గరకు వచ్చి పడుకొంటావా?"

వాడు గంతుపేసి నా చేతుల్లోకి జరికాడు. నా కంఠం కౌగలించుకున్నాడు. వాడి బుగ్గలు తుడిచి ఇకనేడ్వవద్దని బుజ్జగించాను. ఆ మరగుజ్జు ముసలాడ్ని పట్టుకొని మంచానికి కట్టేస్తాను రెమ్మని చెప్పాను.

పిల్లవాడు విడ్రపోయాడు. కాని, అప్పుడప్పుడూ వెక్కుతూనే వున్నాడు. బయట తిరుగుతున్న కార్లలైట్లు ఇంటి కప్పుమీద పడుతున్నాయి. కాని, నాకు నిద్రరావటం లేదు. అంత మొరటుగా వ్యవహరించినందుకు నాకే అసహ్యమనిపించింది. ఆ పసివాడితేం తెలుసు! వాడికి కల వచ్చి పుంటుంది.

కళ్ళు మూసుకొన్నాను, కాని నాకు నిద్ర రావటంలేదు. చెదిరిపోయిన వాడి జుట్టు అప్యాయతగా నిమురుసాగాను. నా బాల్య విశేషాలు ఒక్కొకటే గుర్తుకు రా సాగాయి.

ముక్కునుంచి రక్తం కారుతున్న టోమా, వాడి తల్లి ఇన్నితిత్సా నా స్మృతిపథంలో అగుపడ సాగారు.

మనుష్యులు ఆకాశంలోకి ఎగిరిపోతున్నట్లు యేదుకు కలలు కంటారో మా స్కూలు హాస్టలు చెప్పిన కథ గుర్తుకొచ్చింది. మన తలగడల్లో కోళ్ల కడుపు క్రిందటి పెత్తని యీకాలు వుంటాయిట. అందువల్ల కలల్లో ఆకాశంలోకి యెగిరిపోతాయట!

కాని మా తలగడల్లో కోళ్ల ఈకలు లేవు. గడ్డి తక్కిన తలగడలు మాని,

టోమా, నేనూ మా తలగడల్లో కోడి ఈకలు పెట్టుకోవాలని నిశ్చయించు కున్నాము. అందు కోసం టోమా యింట్లో పొదుగుతున్న కోడిని యెత్తు తెస్తాము. అబ్బ! ఆ కోడి ఎంతగబ్బు వాసన కొట్